జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
గురువారం | 29 | జనవరి | 2026 ◆ పేజీలు : 4



# నగరంలో మురికి కాల్వల సమస్యలకు శాశ్వత పరిష్కారం

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు
- 21వ డివిజన్ లో సిసి రోడ్లు, సైడ్ డ్రైన్ నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేసిన మంత్రి తుమ్మల

**ఖమ్మం ప్రతిరోజు ప్రజా జ్యోతి:** ఖమ్మం నగరంలో మురికి కాల్వల సమస్యలకు శాశ్వత పరిష్కారం కొరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి చర్యలు చేపడుతున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్,సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.బుధవారం 21 వ డివిజన్ లో రూ. 545.60 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, ఖమ్మం నగరంలో మురికి కాల్వల సమస్యలకు శాశ్వత పరిష్కారం అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణానికి రూ. 1250 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణ పనులకు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించినట్లు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో కేంద్ర ప్రభుత్వ నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణం చేపడతామని మంత్రి తెలిపారు. ఖమ్మం నగరంలో తాగునీటి సమస్య లేకుండా మరో 250 కోట్లతో తాగునీటి పథకం పనులు చేపట్టినట్లు మంత్రి తెలిపారు.నగరంలో అన్ని మౌళిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రణాళికాబద్ధ చర్యలు చెప్పట్టిందని అన్నారు. ఖమ్మం నగరం క్లీన్ అండ్ గ్రీన్ గా ఉండేలా పౌర సహకారంతో అడుగులు వేస్తున్నట్లు తెలిపారు. నగరం పచ్చదనంతో, పరిశుభ్రంగా ఉండేలా ప్రతిఒక్కరు తమ వంతు బాధ్యత నెరవేర్చాలన్నారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు,డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా,కార్పొరేటర్లు,ప్రజాప్రతినిధులు,వివిధ శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెంచాలి
- ఎన్.సి.డి. సర్వే నిర్వహణపై వైద్య అధికారులు దృష్టి సారించాలి
- వైద్య,, ఆరోగ్యశాఖపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్యశాఖ వివిధ విభాగాల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పి.హెచ్.సి. లలో పని చేసే ప్రతి సిబ్బంది అటెండెన్స్ ను పర్యవేక్షించాలని, అనుమతిలేని సెలవులు, గైర్హాజరుపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఏఎన్సి రిజిస్ట్రేషన్ వంద శాతం జరగాలన్నారు. 4 సార్లు పరీక్షలు జరిగివుండాలని తెలిపారు. ప్రతి వైద్యాధికారి తన పరిధిలోని ఆశా కార్యకర్తలతో రెగ్యులర్ గా సమావేశాలు పెట్టుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రయివేటు ఆసుపత్రుల్లో ఆపరేషన్లు ఎక్కువగా జరుగుతున్నాయని, ప్రతి కేసును పరిశీలించి, అవసరంలేని ఆపరేషన్లు నిరోధించాలన్నారు. గర్భిణీ లకు చికిత్స అందించడంలో నిర్లక్ష్యం వహించిన ప్రైవేట్ ఆసుపత్రులపై కూడా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఆశా కార్యకర్తలు

మిగతా 2 లో...

# ప్రైవేటు ఆసుపత్రులను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి..

- ప్రైవేట్ ఆస్పత్రిలో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు డిఎం హెచ్వో...



**కల్లూరు, జనవరి: 28 ప్రజాజ్యోతి** కల్లూరు పట్టణంలోని ప్రైవేట్ ఆస్పత్రులను ఖమ్మం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి రామారావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. బుధవారం కల్లూరు పట్టణంలోని పలు ప్రైవేటు అన్ని ఆసుపత్రులను మరియు ల్యాబ్ లను ఆయన పరిశీలించారు.వైద్య ఆరోగ్య శాఖ నిబంధనలు పాటించాలని అన్ని ఆసుపత్రులు మరియు ల్యాబ్ లకు అనుమతులు తప్పనిసరిగా ఉండాలి అని అత్యధిక వసూళ్లకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు అని అన్నారు. లైసెన్సులు రద్దు చేయడం జరుగుతుందని, అర్హులైన వైద్యులు మాత్రమే వైద్యం చేయాలని, లింగ నిర్ధారణ

మిగతా 2 లో...

# నామినేషన్ సెంటర్లను పరిశీలించిన నోడల్ అధికారిణి - జడ్పీ సీఈవో దీక్ష రైనా



**ఖమ్మం వైరా: జనవరి 28 ప్రజా జ్యోతి** వైరా పురపాలక ఎన్నికల నామినేషన్ కేంద్రాలను బుధవారం ప్రత్యేక మోడల్ అధికారిణి, జడ్పీ సీఈఓ దీక్ష రైనా పరిశీలించారు. తొలుత ఎంపీడీవో కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన కేంద్రాన్ని పరిశీలించిన అనంతరం, తాసిల్దార్ కార్యాలయంలో నామినేషన్ల కేంద్రాన్ని పరిశీలించారు. తాసిల్దార్ సురేష్ బాబు, మున్సిపల్ కమిషనర్ గురులింగంతో మాట్లాడారు. నిబంధనల ప్రకారం నామినేషన్ సెట్లను సేకరించాలని సూచించారు. అభ్యర్థులు పాటించాల్సిన నియమాలను తెలియజేస్తూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. నామినేషన్ల సేట్లను పూర్తిగా పరిశీలించి ఆమోదించాలని తెలిపారు. ఆమె వెంట చింతకాని ఎంపీడీవో శ్రీనివాస్ ఉన్నారు. మొదటి రోజు రెండో వార్డ్ నుంచి ఒకటి, 11 వ వార్డు నుంచి ఒకటి మొత్తం 2 నామినేషన్లు దాఖలయ్యాయి.

## ప్రైవేటు ఆసుపత్రులను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి

(మొదటి పేజీ తరువాయి...)

పరీక్షలు చేయరాదని, ధరల పట్టికలు ప్రకారంగానే ప్రజల దగ్గర తీసుకోవాలని అధిక వసూళ్లు పాల్పడి ఫిర్యాదులు వచ్చినట్లయితే వెంటనే అటువంటి ప్రైవేట్ యాజమాన్య ఆస్పత్రిలపై చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు. రోగులకు సంబంధించిన మెడిసిన్ మాత్రమే రాయాలని సొంతంగా మెడికల్ షాప్ లో ఉన్నాయని ఆ భారాన్ని అంతా రోగులపై భారం వేయొద్దని, పట్టణంలోని అన్ని ప్రైవేట్ మెడికల్ షాపులలో ఎమ్మార్పీ ధరలకే అమ్మాలి, మెడికల్ షాప్ యజమానులు అత్యధికంగా వసూలు చేస్తున్నారని పలుమార్లు ఫిర్యాదులు వస్తున్నాయని,నియమ నిబంధనలు పాటించకుండా అత్యధిక ధరలకు మెడిసిన్ అమ్మిన వసూలు చేసిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ఖమ్మం జిల్లాలో కల్లూరు మండలంలో అత్యధిక మెడికల్ షాపులు ఉన్నాయని రిజిస్టర్ ఫార్మసిస్ట్ మాత్రమే నిర్వహించాలని మరియు డాక్టర్ ప్రెస్క్రిప్షన్ లేకుండా సొంత వైద్యంతో ఇంజక్షన్లు చేసిన మందులు ద్వారా రోగులకు హాని జరిగినట్లయితే వెంటనే మెడికల్ షాపుల పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ప్రైవేట్ యాజమాన్యం చట్టపరమైన నియమనాలు ఉల్లంఘిస్తే మాకు ప్రజలు వెంటనే ఫిర్యాదు చేయాలని సూచించారు. అగ్నిమాపక శాఖ, బయో మెడికల్ మేనేజ్మెంట్ వారి ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరిగా ఉండాలి అని ,నిబంధనలు పాటించని ఆసుపత్రులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ ప్రదీప్, ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ నవ్య కాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ అధికారిని సన్మానించిన వర్కర్లు



కామేపల్లి మండల కామేపల్లి మండల కామేపల్లి మండల పంచాయతీ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన వివిఎస్ శాస్త్రిని మండల పరిధిలోని పంచాయతీ వర్కర్లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వర్కర్లు సంఘం నాయకులు మేకల మల్లికార్జున్ రావు శీలపాక శేషయ్య బోడ వెంకటేష్ అనంతరాములు తిలక్ సర్వయ్య రాంబాబు ఇజాక్ తదితరులు పాల్గొన్నారు.

## పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి పై వస్తున్న అసత్య ప్రచారాలను నమ్మొద్దు

- రానున్న ఎన్నికల్లో పాలేరులో బి ఆర్ఎస్ పార్టీ విజయకేతనం ఎగరవేయటం ఖాయం
- బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భాష బోయిన వీరన్న



**తిరుమలాయపాలెం జనవరి 28 (ప్రజా జ్యోతి)** పాలేరు మాజీ ఎమ్మెల్యే పై వస్తున్న అసత్య ప్రచారాలను నమ్మవద్దు! పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి పార్టీ మారుతున్నారని సోషల్ మీడియాలో, అలాగే కొన్ని వార్తా మాధ్యమాల్లో వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవం మరియు నిరాధారం. ఈ తప్పుడు ప్రచారాన్ని నేను తీవ్రంగా ఖండిస్తున్నాను. గౌరవనీయులు శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) గారి నాయకత్వంలోనే బిఆర్ఎస్ పార్టీలో కందాల ఉపేందర్ రెడ్డి కొనసాగుతున్నారు. అందువల్ల పాలేరు నియోజకవర్గ ప్రజలు, అభిమానులు, కార్యకర్తలు ఇలాంటి పుకార్లను, ఊహాగానాలను ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మవద్దని మనవి చేస్తున్నాను. మేమంతా కేసీఆర్ వెంటే ఉంటాం. రాబోయే రోజుల్లో పాలేరు నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలవబోయే నాయకుడు కందాల ఉపేందర్ రెడ్డి అని టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భాష బోయిన వీరన్న తెలిపారు

# ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

(మొదటి పేజీ తరువాయి...)

రెగ్యులర్ గా తమ పరిధిలో ఇంటింటి సర్వే చేస్తూ గర్భిణి మహిళల వంద శాతం ఏ.ఎన్.సి. రిజిస్ట్రేషన్ పూర్తి అయ్యేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల దగ్గర ఉన్న వసతులు ప్రైవేటు ఆసుపత్రులలో లేవని దీనిపై అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో వీలైనంత వరకు సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలని, సి సెక్షన్ డెలివరీలను నివారించాలని అన్నారు. ప్రతి సెక్షన్ ఆపరేషన్ పై ఆడిట్ రిపోర్ట్ ఉండాలని అన్నారు.ప్రతి పి.హెచ్.సి. పరిధిలో వంద శాతం పిల్లలకు టీకాలు వేయించాలని, వైద్య అధికారులు టీకాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని,ప్రతి ఆశా కార్యకర్త ఫాలో అప్ చేయాలని అన్నారు. ఎల్ఎంపి రిజిస్టర్స్ రాయాలని కలెక్టర్ అన్నారు. ప్రతి పి.హెచ్.సి. పరిధిలో ఎన్.సి.డి. సర్వే పూర్తి చేసి వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేయాలని, వైద్య అధికారులు తమ పరిధిలో ఆశా కార్యకర్తలతో చర్చించి సమస్యకు పరిష్కారం చూపాలని అన్నారు. ఎన్.సి.డి. సర్వే నిర్వహణలో ఆశా కార్యకర్తలు, ఏ.ఎన్.ఎం, ఎం.ఎల్.హెచ్.పి. పాత్ర ఎంత ఉండా లో నిర్దేశించుకోవాలని అన్నారు. ఆరోగ్య మహిళకి వైద్యాధికారికి లక్ష్యాలు ఇచ్చి, వాటిని ఆన్లైన్ చేసి, మానిటరింగ్ చేయాలన్నారు. టీబీ నిర్మూలనకు చిత్తశుద్ధితో కృషి చేయాలని, నిర్దేశించిన లక్ష్యం మేరకు అనుమానితులను గుర్తించి వైద్య పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. తెలంగాణ డయాగ్నొస్టిక్ హబ్ ద్వారా వైద్య పరీక్షల ఫలితాలు త్వరగా అందించేలా చూడాలని అన్నారు. ప్రతి ఆరోగ్య కేంద్రానికి సంబంధించి ఎంత మంది ఓపి, ఎన్ని సాంపుల్ సేకరించింది, ఎన్ని రిపోర్టులు 24 గంటల్లో అందించింది, ఎన్ని తిరస్కరించింది వివరాల నివేదిక ప్రతినెలా సమర్పించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో పరీక్షలు జరిగినప్పుడు ప్రజలకు మనపై నమ్మకం పెరుగుతుందని అన్నారు. ప్రతి పి.హెచ్.సి.కి లక్ష్యాలు కేటాయించి వైద్య పరీక్షల శాంపిల్స్ సేకరించాలని అన్నారు. ఆర్బిఎస్ కె టీమ్ వంద శాతం పిల్లల్ని స్క్రీనింగ్ చేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు వెళ్లాలని, ప్రభుత్వ వసతి గృహాలు రెగ్యులర్ గా సందర్శించి, అవసరమైన పిల్లలకు వైద్య సేవలు అందించాలని అన్నారు. సికిల్ సెల్ లక్ష్యం పూర్తి చేయాలని, గుర్తించిన వారికి తగు చికిత్స అందించాలని తెలిపారు. ఎయిడ్స్ పట్ల ప్రజల్లో అవగాహన పెంచాలని తెలిపారు. మధిరలో క్రొత్త బ్లడ్ బ్యాంకు ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు.కంటి వెలుగు కార్యక్రమంలో ఆపరేషన్ల అవసరం గుర్తించిన వారికి ఆపరేషన్లు చేపట్టాలని అన్నారు. దత్తత నియమాల ప్రకారం పొందేలా చూడాలన్నారు. మూడవ అమ్మాయి పుట్టినచోట వారిని ట్రాక్ చేయాలన్నారు. వేసవికాలంలో హీట్ వేవ్ దృష్ట్యా ఓఆర్ఎస్, ప్రధమ చికిత్స మందులు అన్ని ఆరోగ్య కేంద్రాల్లో తగినంత అందుబాటులో ఉంచాలన్నారు. ప్రజల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.రామారావు,అదనపు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. చందు నాయక్, డిప్యూటీ వైద్య ఆరోగ్య అధికారి డా. వేణు మనోహర్, పీవో లు డా.సుబ్బారావు, డా. బిందుశ్రీ, డా.ప్రవీణ, ప్రోగ్రామ్ అధికారులు,వైద్యాధికారులు, సూపర్వైజర్లు, పాల్గొన్నారు.



# పార్కింగ్లో ఉన్న వాహనాల బ్యాటరీల చోరీ కేసులో నిందితులు అరెస్ట్



**రఘునాథపాలెం ప్రజాజ్యోతి** రఘునాథపాలెం మండలంలోని పలు ప్రాంతాల్లో పార్కింగ్లో ఉన్న వాహనాల బ్యాటరీలు చోరీకి ఎత్తించిన దొంగల రెండు రోజులు క్రితం మూడు కేసులు నమోదు చేయగా. సిఐ తెలిపిన వివరాలు కి వెళ్తే పార్కింగ్ చేసి ఉన్న వాహనాల నుంచి విలువైన బ్యాటరీలను అపహరిస్తున్న ఓ దొంగను పోలీసులు పట్టుకున్నారు. ఖమ్మం టౌన్ ఏసీబీ రమణమూర్తి గఆదేశాల ప్రకారం రఘునాథపాలెం పోలీస్ స్టేషన్ సీఐ ఉస్మాన్ షరీఫ్ ఆద్వర్యంలో ఎస్సై నరేష్, సిబ్బందితో బుధవారం రఘునాథపాలెం పోలీస్ స్టేషన్ ఎదురుగా జింకల తండా ఎక్స్ రోడ్డు లో వాహనాలు తనిఖీ చేయుచుండగా AP 28 BE 6372 నెంబర్ గల వ్యాగనార్ బ్లూ రంగు కారు వస్తుండగా దానిని ఆపి చెక్ చేయుటకు పోలీసు ప్రయత్నించగా కారులో ఉన్న కార్ డ్రైవర్ కార్ ను ఆపి అతనితో పాటుగా వున్నా మరొక వ్యక్తి ఇద్దరు తప్పించుకొని పారిపోవటానికి ప్రయత్నించగా పోలీసు, దొంగలను వెంబడించి పట్టుకొని అట్టి వ్యక్తులను విచారించగా, గత కొంతకాలం నుండి ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ పోలీస్ స్టేషన్ ల పరిధిలో వాహనాలకు ట్రాక్టర్లు, జెసిబి లు, బస్సులకు ఉన్న బ్యాటరీలను దొంగిలించి రఘునాథపాలెం పల్లె ప్రకృతి వనం చెట్లు పొదలలో దాచి ఉంచి అట్టి బ్యాటరీలను,గ్యాస్ బండను, ఐరన్ రాడ్స్ ను తీసుకొని వెళ్లి ఖమ్మంలో అమ్ముకుందామని వెళుతున్నామని వారు తెలపగా వారి వివరాలు అడుగగా. 1)అక్బర్ తండ్రి అలీ వయసు 45 సంవత్సరాలు కులం ముస్లిం వృత్తి కార్ డ్రైవర్ నివాసం ఖమ్మం. సొంత గ్రామం రామచంద్రపురం గ్రామం పెనుబల్లి మండలం ఖమ్మం జిల్లా 2). రెండో వ్యక్తి పేరు షేక్ సైదులు తండ్రి సుభాన్ వయసు 31 సంవత్సరాలు కులం దూదేకుల వృత్తి కార్ డ్రైవరు నివాసం బల్లేపల్లి, ఖమ్మం అర్బన్ మండలం వివిధ పోలీస్ స్టేషన్లో చేసిన దొంగతనాల వివరాలు:- 1). రఘునాథపాలెం మండలం గడ్డి కుంట గ్రామంలో ఆపి ఉన్న బస్సు నుంచి ఒక బ్యాటరీని దొంగిలించినట్లుగాను. 2). ఖమ్మం జిల్లా కోర్టు ఆవరణలో ఉన్న జనరేటర్ నుండి ఒక బ్యాటరీని దొంగిలించినట్లుగాను 3).కూసుమంచి మండలం జిళ్ళాచెరువు దగ్గర హైవే ప్రక్కగా ఉన్న వ్యవసాయ భూమిలో ఉన్న రేకుల షెడ్ లో నుంచి ఒక బ్యాటరీ ఒక తైవాన్ పంపు దొంగిలించినట్లుగాను 4). రఘునాథపాలెం మండలం యాపిల్ సెంటర్లో ఉన్న ఫ్లై యాష్ బ్రిక్స్ ఫ్యాక్టరీల్లో ఉన్న మూడు ట్రాక్టర్ల నుంచి మూడు బ్యాటరీలను 5).అదేవిధంగా వి.వెంకటాయపాలెం గ్రామంలో పంచాయతీ ఆఫీసులో ఉన్న ట్రాక్టర్ నుండి ఒకటి బ్యాటరీని 6).వి. వెంకటాయపాలెం గ్రామంలో మరొక ట్రాక్టర్ నుండి ఇంకో బ్యాటరీని 7).కామేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గోవిందరాల గ్రామంలో స్కూల్లో నుండి ఇన్వర్టర్ బ్యాటరీ లు 6 ఒక గ్యాస్ బండ 8).డ్రాగన్ ఫ్రూట్ పొలములో ఇనుప రాడ్లను దొంగిలించినట్లుగా 9).అదే విధంగా ఖానాపురం హవేలీ పోలీస్ స్టేషన్ పరిధిలో బాలాపేట గ్రామం ఊరు బయట ఉన్న జెవిడి వెంచర్లో మూడు టిప్పర్ల నుండి 6 బ్యాటరీలను దొంగిలించినట్లుగా చేసిన నేరాలని అంగీకరించారు. ఇట్టి నేరస్తులు ఇద్దరు వద్ద నుండి సుమారు 2 లక్షల 16 వేల రూపాయలు విలువ కలిగిన బ్యాటరీలు గ్యాస్ బండ ఇనుప వస్తువులు ముద్దాయిలు నేరం చేయడానికి ఉపయోగించిన వ్యాగనార్ కార్ స్వాధీనపరచుకొని ముద్దాయిలను కోర్ట్ నందు హాజరు పరచనైనది. సీఐ ఉస్మాన్ షరీఫ్ తెలిపారు.

# మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలి

- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్య నారాయణ





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** డిసిసి కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన ముఖ్యనేతల సన్నాహక సమావేశం ఈ సందర్భంగా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ మన జిల్లాలో గతంలో మూడు మున్సిపాలిటీలు ఉన్నాయని ఇప్పుడు రెండు మున్సిపాలిటీలు పెరిగి మొత్తం ఐదు మున్సిపాలిటీలు అయ్యాయని ఈ ఐదు మున్సిపాలిటీలలో కాంగ్రెస్ జెండా విజయకేతనం ఎగురవేయాలని ఆ దిశగా ప్రజల వద్దకు మనప్రజాపాలన అందిస్తున్న ఫలాలు ఓటర్లకు వివరించాలని ముఖ్య నాయకులను కోరారు అదే విధంగా ముఖ్య నాయకులు ఈ ఐదు మున్సిపాలిటీలలో పార్టీ విజయం కొరకు పాటు పడుతూ అన్ని వర్గాల నాయకులను సమన్వయ పరుస్తూ పని చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో శాసనసభ మాజీ సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, శాసనమండలి మాజీ సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్, జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు వడ్డేబోయిన నరసింహారావు,రాష్ట్రమహిళా కాంగ్రెస్ నాయకురాలు పగడాల మంజుల,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్, జిల్లా ఎస్ సి సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్యలు మాట్లాడుతూ జిల్లా కాంగ్రెస్ కమిటీ సూచనల మేరకు జిల్లా లోని ఐదు మున్సిపాలిటీలలో అన్ని వర్గాల నాయకులను సమన్వయ పరుస్తూ పార్టీ అభ్యర్థుల విజయం కొరకు అహర్నిశలు కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని ముఖ్య నాయకులు,డివిజన్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## చీఫ్ మినిస్టర్ ట్రోఫీ మండల స్థాయి క్రీడలు ప్రారంభోత్సవం.

- ప్రారంభ వేడుకల్లో పాల్గొన్న తహసిల్దార్, ఎంపీడీవో



**కల్లూరు, జనవరి: 28 ప్రజా జ్యోతి** కల్లూరు పట్టణం మినీ స్టేడియం ప్రాంగణంలో చీఫ్ మినిస్టర్ ట్రోఫీ మండల స్థాయి క్రీడలను కల్లూరు తహసిల్దార్ పులి సాంబశివుడు ఘనంగా ప్రారంభించారు. మండల పరిధిలోని 23 గ్రామపంచాయతీల ప్రైవేటు మరియు ప్రభుత్వ పాఠశాలల లో జరిగిన ఆటల పోటీల్లో విజయం సాధించిన క్రీడాకారులకు బుధవారం మినీ స్టేడియం ఆవరణలో కబడ్డీ, వాలీబాల్, కోకో, అట్లాంటిక్స్, యోగ, వంటి క్రీడలను తహసిల్దార్ పులి సాంబశివుడు మరియు ఎంపీడీవో డి. చంద్రశేఖర్ సంయుక్తంగా లాంఛనంగా ప్రారంభించడం జరిగింది. జనవరి 28 తేదీ నుండి 30 వరకు జరుగనున్న ఆటల పోటీల్లో పాల్గొన్న 150 మంది క్రీడాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ఉపాధ్యాయులు మోదుగు వెంకటేశ్వర రావు వ్యాయామ దర్శకులు బోడా బీమా, తులసి, వ్యాయామ ఉపాధ్యాయులు రాధాకృష్ణ, కె. అప్పారావు, స్టేడియం కోచులు టి. గౌతమ్ రెడ్డి, నంద్యాల గోపాలరావు జి. శ్రీనివాస్, గ్రౌండ్ మెన్ నాగబాబు, నిర్వహణ కార్యదర్శి పసుపులేటి వీర రాఘవయ్య, తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర సమరయోధుడు, సంఘ సంస్కర్త-లాలాలజిపతిరాయ్ జన్మదిన వేడుకలు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం పట్టణంలోని త్రివేణి విద్యాసంస్థ లో ప్రముఖ రచయిత,సంఘసంస్కర్త,స్వాతంత్ర సమరయోధుడుఅయిన లాలాజపతిరాయ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేంద్రప్రసాద్ లాలా లజపతిరాయ్ చిత్రమాలికకి పూలమాల అలంకరించి,చేసినటువంటి సేవలను కృషిని కొనియాడారు.పంజాబ్ కేసరిగా ఎలా పేరు పొందారు, ఆర్య సమాజం ఎలా స్థాపించారో వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల అధిపతి యార్లగడ్డ వెంకటేశ్వర్ రావు వైస్ ప్రిన్సిపాల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎంపీడీవోకు సమ్మె నోటీస్ అందజేసిన పంచాయతీ కార్మికులు



**కల్లూరు, జనవరి: 28 ప్రజాజ్యోతి** గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పూర్తిగా రద్దు చేయాలని ఆలోచనతోనే కేంద్ర ప్రభుత్వం వీబీ–జీ రామ్ జీ పేరుతో కొత్త పథకం ద్వారా నాలుగు లేబర్ కోడలు ఏర్పాటు చేసి పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేయాలని చూస్తుందని కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 2న దేశవ్యాప్తంగా అన్ని జిల్లాల ప్రభుత్వ కార్యాలయంలో సార్వత్రిక సమ్మెలో తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులందరూ ధర్నాలు చేపట్టాలని నిర్ణయించినట్లు ఏఐటిసియు ఆధ్వర్యంలో తెలియజేస్తూ మండల గ్రామ అభివృద్ధి అధికారి డి. చంద్రశేఖర్ కు సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా పంచాయతీ వర్కర్ యూనియన్ జిల్లా కార్యదర్శి పిట్టల మల్లయ్య నాయకులు, ఖమ్మం జిల్లా ఉపాధి హామీ నాయకులు దండు ఆదినారాయణ, వేము రాంబాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విధివిధానాల వల్ల ప్రజలు కార్మికులు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారని సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో కల్లూరు మండల నాయకులు కల్లూరు మండల పంచాయతీ ఏఐటియుసి మండల అధ్యక్షులు మాగంటి రాజశేఖర్ ఉపాధ్యక్షులు జానపాటి మల్లేష్ కార్యదర్శి బానోతు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గంగారంలో ముగిసిన సీఎం కప్ ఆటల పోటీలు

- విజేతలకు బహుమతులు అందజేసిన దాసరి చిట్టి నాయన







**సత్తుపల్లి జనవరి28(ప్రజా జ్యోతి )** ఇటీవల తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రకటించిన సీఎం కప్ ఆటల పోటీలు గ్రామస్థాయిలో గెలిచిన వారికి,మండల పరిధిలోని గంగారం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆటలు పోటీలను బుధవారం ప్రారంభించారు. గ్రామస్థాయిలో గెలిచిన విజేతలు ఖో ఖో,కబడ్డీ, వాలీబాల్, లాంగ్ జంప్ ఆటలు పోటీలు జరగగా, విజేతలకు దాసరి వీరారెడ్డి జ్ఞాపకార్థం వారి తనయుడు దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన) వారి చేతుల మీదుగా విజేతలకు షీల్డ్, మెమెంటోలు,సర్టిఫికెట్లు సత్తుపల్లి ఎంపీడీవో చిన నాగేశ్వరావు, గంగారావు సర్పంచ్ కాకర్ల రేవతి, బేతుపల్లి సర్పంచ్ దొడ్డ రాజేంద్రప్రసాద్ (అమ్ములు) రామగోవిందపురం సర్పంచ్ మందపాటి మౌనిక రెడ్డి చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా దాసరి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో ఆటల పోటీలు పెట్టటం వలన విద్యార్థులలో ఉన్న ప్రతిభను గుర్తించడం సులువు అవు తుందని,భవిషత్ లొ ఉన్నత స్థాయిలో ఉండేందుకు ఈ ప్రతిభ కనపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జయరాజు,గ్రామ పెద్దలు, పాలకవర్గ సభ్యులు,కాంగ్రెస్ నాయకులు,మధు బాబు యూత్ సభ్యులు ఉన్నారు.

## ఐఖ్యాతరాగం ఆలపించిన కాంగ్రెస్ నేతలు..

- శ్రేణులతో పురపాలక గెలుపు కోసం ప్రతిజ్ఞ చేయించిన వైరాఎమ్మెల్యే..



**ఖమ్మం వైరా: జనవరి 28 ప్రజా జ్యోతి** పురపాలక పోరుకి నోటిఫికేషన్ రావటంతో అధికార కాంగ్రెస్ ఆ పార్టీ శ్రేణులతో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో టికెట్లు ఆశిస్తున్న ఆశావులతో సమావేశం ఏర్పాటు చేశారు. వైరా కాంగ్రెస్ అధ్యక్షులు ఎదునూరి సీతారాములు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ పాల్గొన్నారు. ఆయనతోపాటు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ, మాజీ అధ్యక్షులు పువాళ్ళ దుర్గాప్రసాద్, మార్కెట్ గిడ్డంగల చైర్మన్ రాయల్ నాగేశ్వరావు, మాజి మార్కెడ్ వైస్ చైర్మన్ బొర రాజశేఖర్, పీసీసీ కార్యదర్శి కట్ల రంగారావు, ఏఎంసి గోళ్ళ గంగారావు, మాజీ చైర్మన్ సూతకాని జయపాల్ పాల్గొన్న ఈ సమావేశంలో అభ్యర్థులు సమిష్టిగా ఎన్నికల్లో పనిచేసి కాంగ్రెస్ అభ్యర్థులు గెలిపించాలని పిలుపునిచ్చారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పదవులు పనిచేసే కార్యకర్తల దగ్గరికి వస్తాయని అన్నారు. తాను 20 ఏళ్లు పార్టీ కోసం నిబద్ధతతో పనిచేస్తే, ఎమ్మెల్యే టికెట్ వచ్చిందని చెప్పారు. పువాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ, తాను 40 ఏళ్లుగా కాంగ్రెస్ ని నమ్ముకుని పనిచేస్తే మండల అధ్యక్షుడు పదవి కూడా నిరాకరించిన, తనను ఏకంగా జిల్లా కాంగ్రెస్ పదవి ఇచ్చి పార్టీ గౌరవించిందని గుర్తు చేశారు. పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ మాట్లాడుతూ నిబద్ధతతో పనిచేసే కార్యకర్తలకు పదవులు నడుచుకుంటూ వస్తాయన్నారు. మాజీ మార్కె పెడ్ వైస్ చైర్మన్ బొర్ర రాజశేఖర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో నాయకులందరూ ఐక్యంగా పనిచేసి, పురపాకం గెలుచుకొని కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎమ్మెల్యే చొర్వతో నాయకులంతా ఐక్యంగా చేతులు ముందుకు చాచి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో దరఖాస్తులు చేసుకున్న వందకు పైగా సభ్యులతో పాటు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగాలి సీఐ ముత్తు లింగయ్య



**కల్లూరు, జనవరి: 28 ప్రజా జ్యోతి** కల్లూరు మున్సిపాలిటీలో బుధవారం 20 వార్డులకు నామినేషన్ స్వీకరణ కేంద్రాలను సత్తుపల్లి రూరల్ సీఐ ముత్తు లింగయ్య పరిశీలించారు. ఉదయం నామినేషన్ స్వీకరణ కేంద్రాలను తమ బృందంతో పరిశీలించి అధికారులకు ప్రశాంత వాతావరణంలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ జరగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మున్సిపాలిటీ కమిషనర్ రామ్ దుర్గారెడ్డి, ఎస్సై డి. హరిత సిబ్బంది శ్రీనివాస చారి, ఎస్.కె ఇర్షద్, గన్మెన్ సాంబత్తిన రవి పాల్గొన్నారు.

## కోతుల బెడద నుండి ప్రజలను కాపాడటానికి ప్రయత్నం చేస్తున్న సర్పంచ్ లూసి



**కామేపల్లి ప్రజా జ్యోతి** కామేపల్లి మండలంలోని ముచ్చర్ల గ్రామ పరిధిలో పిల్లలు పెద్దలు మహిళలు కోతుల వలన ఇబ్బందులు పడుతుంటే గ్రామపంచాయతీ సర్పంచ్ జాటోతు జాయి లూసి కోతులను తరిమికొట్టే ప్రయత్నం చేశారు దీని కొరకు గ్రామంలోని యువకులను పెద్దలను అందరినీ ఏకం చేసి ఎలుగుబంటి వేషాధారణలతో కోతులను తరిమికొట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ వార్డ్ మెంబర్స్ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రవేట్ ఎలక్ట్రిషన్ నూతన కమిటీ వారికి నియామక పత్రలు అందించిన జిల్లా అధ్యక్షులు బాలరాజు.



**కల్లూరు జనవరి 28 ప్రజాజ్యోతి** కల్లూరు మండల ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్ ట్రేడ్ యూనియన్ నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన ఈ కమిటీ సభ్యులు అందర్నీ బుధవారం పట్టణంలోని మదర్ రోడ్ లో గల ఇమేజ్ ఫంక్షన్ హాల్ లో సీనియర్ ఎలక్ట్రీషియన్లు పథకముడి నరసింహాచారి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు ధర్నాసి.బాలరాజు మూడు సంవత్సరాల కాలపరిమితతో గల నియామక పత్రాన్ని వారికి అందించారు. నూతన కమిటీ మండల అధ్యక్షునిగా బుర్రి.నరసింహారావు, ఉపాధ్యక్షులుగా వలసాల. సురేష్ ( సూరి), ధర్నాసి కరుణాకర్ రావులు, ప్రధాన కార్యదర్శిగా ఎస్కే. మోసిన్ పాషా, సహాయ కార్యదర్శిగా ఇల్లూరి.రవి, ప్రచార కార్యదర్శిగా కన్నె కంటి. వాసు, ఉమా మహేష్‌లు, కోశాధికారిగా రామడుగు. హరికృష్ణ, గౌరవ అధ్యక్షులుగా జూపూడి. జయరాజు, గౌరవ సలహాదారులుగా మీర్జా కమల్షా బేగ్, పి.నరసింహ చారి , సంపసాల శ్రీనివాసరావు లు తోపాటుగా మరి కొందరిని కార్యనిర్వాహక సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్ఐ డీలర్ రాము, బోబోలు లక్ష్మణరావు. పెద్ద బోయిన నారాయణరావు, హీరో హోండా షోరూం రాము, శ్రీనివాస చారి, కృష్ణమాచారి, మేము చార్లెస్, అప్పారావు బాలాజీ శేఖర్ రాజేష్ పలువురు ఎలక్ట్రిషన్లు పాల్గొన్నారు.

# ఈత చెట్లను తొలగించిన వారిపై కలెక్టర్ ఫిర్యాదు






- ♦ **గీత కార్మికుల జీవనాధారమైన 50 ఈత చెట్లు పీకువేత**

**తిరుమలాయపాలెం జనవరి 28 ప్రజా జ్యోతి )** తిరుమలాయపాలెం మండల పరిధిలోని దమ్మాయిగూడెం గ్రామంలో గీత కార్మికులకు జీవన ఆధారమైన ఈత చెట్లను నిర్ధాక్షణంగా తొలగించి కక్షపూరితంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల గౌడ సంఘం అధ్యక్షుడు బోడపట్ల సతీష్ గౌడ్ బుధవారం సమీకృత కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ కు ఫిర్యాదు చేశారు. సుమారు 8 సంవత్సరాల క్రితం దమ్మాయిగూడెం గ్రామ గౌడ సంఘం సభ్యులు తమ జీవన ఉపాధి కొరకు గ్రామంలోని చెరువు కట్టపై వందల సంఖ్యలో ఈత మొక్కలను నాటక నిర్ధాక్షిణ్యంగా గ్రామ కాంగ్రెస్ నాయకుడు ఉన్నాం రాజశేఖర్ సూచనల మేరకు పంచాయతీ కార్యదర్శి రమేష్ జె సి బి సహాయంతో ఈత చెట్లను తొలగించిన వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కలెక్టర్ ఫిర్యాదులో పేర్కొన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రంలో గీత కార్మికుల ఉపాధి కొరకు ప్రభుత్వాలు ఈత చెట్లను పెంచేందుకు ప్రభుత్వం ప్రోత్సహిస్తూ వచ్చింది ఇట్టి సమయంలో నాటిన ఈత చెట్లను తొలగించడం గీత కార్మికుల ఉపాధి లేకుండా చేయడమే కాకుండా వారి మనోభావాలను దెబ్బతీశారని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు వెంటనే చెట్లను తొలగించిన వారిపై కఠిన చర్యలు తీసుకొని తొలగించిన ఈత చెట్ల స్థానంలో కొత్త మొక్కలను గ్రామపంచాయతీ నిధులతో నాటించాల ని ఆయన డిమాండ్ చేశారు. కలెక్టరేట్ కలిసిన వారిలో ఖమ్మం గౌడ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ శరత్, తోడేటి దుర్గాప్రసాద్ గౌడ్, కుక్కల నాగేశ్వరరావు గౌడ్, తిరుమలాయపాలెం మండలం గౌడ సంఘం అధ్యక్షుడు బోడపట్ల సతీష్గౌడ్, మల్లం సతీష్, గౌడ్, గౌని ఉదయ్ గౌడ్, బోడపట్ల నాగేశ్వరావు గౌడ్, బోడ పట్ల బద్రి గౌడ్, ఖమ్మం జిల్లా వైరాధ్యక్షురాలు వట్టికూటి ఉమాదేవి గౌడ్,తదితరులు పాల్గొన్నారు,

## కాంగ్రెస్ పార్టీకి మేమంతా సైనికుల పని చేస్తాం కాంగ్రెస్ నాయకులు కిషోర్ దత్

- ♦ **కాంగ్రెస్ పార్టీ బీఫామ్ ఎవరికి ఇస్తే వారి వెంటే అంటున్న 17వ వార్డు ఓటర్లు**



**కల్లూరు జనవరి 28 ప్రజా జ్యోతి** కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డులో సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ విజయ్ కుమార్, ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీకి కట్టుబడి ఎవరికి బీఫామ్ ఇచ్చిన వారి వెంటే ఉండి పార్టీ నియమ నిబంధనలకు కట్టుబడి ఉంటామని ప్రజలతో మమేకమై నిత్యం కలిసిమెలసి ఆపదలో ఉన్నవారికి, అండగా నిలబడి ప్రజాబలంతో ప్రతినిత్యం తిరుగుతూ ప్రజలతో కలిసిమెలసి ఎవరికి ఏ ఆపద వచ్చినా వెంటనే మేమున్నామంటూ వెళ్లి 17వ వార్డులో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ దయ్యాల కిషోర్ అన్నారు. బుధవారం కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డు కిషోర్ స్వగృహం నందు 17 వార్డులో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు సమావేశమై తీసుకున్న నిర్ణయం సత్తుపల్లి ఎమ్మెల్యే సూచించిన మేరకు ప్రతి ఒక్కరం బీఫామ్ ఇచ్చిన వారికే తమ వెంట ఉండి వారి మెజార్టీతో గెలిపించుకుంటామని ప్రజల మనలను పొందిన వారికి గెలుపు గుర్రాలకే కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇస్తుందని ఈ విషయాన్ని ప్రతి ఒక్క కాంగ్రెస్ నాయకుడు గుర్తుంచుకొని ఎక్కడ కూడాను అసహానికి గురి కాకుండా పార్టీ నియమ నిబంధనలకు కట్టుబడి పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉబ్బన బాబురావు, మేము చార్లెస్, మేము దినాకర్, ఉబ్బన కృష్ణ, మేకల ప్రసాద్, ఉబ్బన వసంత, ముస్లిం మైనార్టీ నాయకులు శిరసాని మోహన్ రావు, కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మట్ట అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రుపాలెం లో ఘనంగా ప్రారంభమైన సీఎం కప్ ఆటల పోటీలు.



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ ఆటల పోటీలు బుధవారం ఎర్రుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అటహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ క్రీడలను ఎంపీడీవో సురేందర్ ప్రారంభించారు. ఈ క్రీడలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల యొక్క మానసిక శారీరక శక్తిని పెంపొందిస్తాయని విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు చాలా ముఖ్యమని క్రీడల ద్వారానే విద్యార్థుల్లో ఉన్న ప్రతిభ వెలికి తీయొచ్చని ఆయన పేర్కొన్నారు సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు మారబత్తుల జమలయ్య మాట్లాడుతూ ఎర్రిపాలెం మండలంలో ఏడు క్లస్టర్ నుంచి సుమారు 300 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ క్రీడల్లో విజయం సాధించిన క్రీడాకారులను నియోజకవర్గ స్థాయిలో జరిగే సీఎం కప్ క్రీడల్లో పాల్గొంటారని ఆయన తెలిపారు.. పురుషుల విభాగంలో. కబడ్డీ మొదటి బహుమతి.భీమవరం క్లస్టర్. రెండవ బహుమతి మేనవోలు క్లస్టర్ ఖో ఖో మొదటి బహుమతి భీమవరం రెండవ బహుమతి మీనవోలు బాలికల కబడ్డీ విభాగంలో మొదటి బహుమతి ఎర్రుపాలెం రెండవ బహుమతి భీమవరం బాలికల వాలీబాల్ మొదటి బహుమతి ఎర్రుపాలెం రెండవ బహుమతి జమలాపురం విజేతలుగా బహుమతులు పొందారు. ఈ కార్యక్రమంలో ఎర్రుపాలెం మండలం కాంగ్రెస్ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి ఎమ్మార్వో ఉషా శారద. ఎంఈఓ మురళీమోహన్ ఎర్రుపాలెం సర్పంచ్ నంద్రు అశ్విని సీనియర్ కాంగ్రెస్ నాయకులు అయిలురి వెంకటేశ్వర్ రెడ్డి టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్ ఉప సర్పంచ్ షేక్ శభాషి.. మీనవోలు సర్పంచ్ కోటా కన్నమ్మ ఇనగాలి సర్పంచ్ అనసూయమ్మ సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనుమోలు కృష్ణారావు మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుడేటి బాబురావు కంచర్ల వెంకట నరసయ్య రాజీవ్ గాంధీ పీఈటీలు మారాబత్తుల నాగేశ్వరరావు షేక్ అజీమ్ గోపిరెడ్డి జహీరా పాల్గొన్నారు